# తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా (తెల్సా) నిర్వహిస్తున్న
# విద్యార్థుల తెలుగు కథా రచన పోటీ

‘తెల్సా’ నిర్వహిస్తున్న తెలుగు కథల పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనవచ్చును. ఈ కథల పోటీలలో 8వ తరగతి నుంచి 12వ తరగతి (ఇంటర్మీడియేట్) వరకు చదివేవారు పాల్గొనవచ్చును. 8,9,10 తరగతులవారిని ఒక గ్రూపుగానూ, 11, 12 (ఇంటర్మీడియేట్) తరగతులవారిని మరొక గ్రూపుగానూ విభజించి బహుమతులకు ఎంపికచేస్తాము.

| 8, 9, 10 తరగతి విద్యార్థులకు<br>**సీత ఎల్లాప్రగడ స్మారక బహుమతులు** | 11, 12, ఇంటర్మీడియేట్ విద్యార్థులకు<br>**రాంభట్ల కుమార్ స్మారక బహుమతులు** |
|---|---|
| • మొదటి బహుమతి: ₹10,000<br>• రెండవ బహుమతి: ₹7,500<br>• మూడవ బహుమతి: ₹5,000 | • మొదటి బహుమతి: ₹10,000<br>• రెండవ బహుమతి: ₹7,500<br>• మూడవ బహుమతి: ₹5,000 |

| | |
|---|---|
| **కథలు పంపవలసిన చిరునామా**<br>The Headmaster,<br>**Attn: TELSA Story Competitions**<br>SVRZP High School<br>Komatinenivaripalem<br>Chilakaluripet Mandal<br>Palnadu District, AP 522611 | కథలు పంపడానికి గడువు: జూలై 31, 2026<br><br>ఫలితాలు తెలియజేసే తేదీ: అక్టోబర్ 31, 2026 |

## నియమ నిబంధనలు

- కథలను నలుపు లేదా నీలం రంగు ఇంకు పెన్నుతో A4 సైజు తెల్లకాగితానికి ఒకప్రక్క మాత్రమే రాయాలి.
- కథావస్తువు ఏదన్నా కావచ్చు.
- కథను విద్యార్థులు వారి సొంత దస్తూరీలో మాత్రమే రాసి పంపాలి. దస్తూరీ స్పష్టంగా ఉండాలి. ప్రతి పేజీ మీద పేజీ నంబరు, విద్యార్థి పేరు ఉండాలి. ఇవి లేని రచనలు పరిశీలింపబడవు.
- ప్రతి కథతో మేము ఇచ్చిన నమూనా హామీ పత్రం నింపి పంపాలి. హామీపత్రం లేని కథలు పరిశీలించము.
- హామీ పత్రంతో పాటు ***విద్యార్థి ఇంటిపేరుతో సహా పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబరు*** ఉండాలి. స్వంత ఫోను లేకపోతే తల్లిదండ్రులదో, స్కూలు వారినంబరో పంపవచ్చు.
- కథల నిడివికి పరిమితులు లేవు.
- ఒక కవరులో ఒక కథ, హామీపత్రం, Study Certificate మాత్రమే ఉండాలి.
- ఒకరు ఎన్ని కథలైనా పంపవచ్చు. కానీ ప్రతి కథా వేరే కవర్లో పంపాలి. ప్రతి కథతోనూ హామీ పత్రం, Study Certificate (కాపీ పెట్టవచ్చు) జతచేసి పంపాలి.
- తెల్సా విద్యార్థుల తెలుగు కథల పోటీ ఫలితాలు పోటీలో గెలుపొందినవారికి వ్యక్తిగతంగానూ, ప్రచార/ప్రసార మాధ్యమాల ద్వారానూ అక్టోబర్, 2026 లో తెలియచేస్తాము. ఫలితాలు మా వెబ్‌సైటు, ఫేస్‌బుక్‌లో ప్రచురిస్తాము.
- తెల్సా సంస్థ విజేతలకు బహుమతిప్రదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన పక్షంలో గెలుపొందినవారు స్వయంగా వచ్చి బహుమతులను, ప్రశంసా పత్రాన్ని అందుకోవలసి ఉంటుంది.
- బహుమతి యోగ్యమైన కథలు రాని పక్షంలో ఏం చెయ్యాలన్నది 'తెల్సా' సంస్థ నిర్ణయిస్తుంది. ఈ పోటీ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు.
- పోటీకి పంపిన కథల ప్రతులు తిరిగి పంపబడవు.
- కథలు పంపవలసిన ఆఖరు తేదీ: July  31, 2026

# హామీ పత్రం

☐ నా పూర్తిపేరు ________________________________

☐ నా చిరునామా ________________________________

________________________________

________________________________

నా కాంటాక్టు ఫోన్ నంబరు ________________________________

☐ నేను చదువుతున్న స్కూలు/కాలేజీ ______________________________________

☐ నేను చదువుతున్న తరగతి__________

☐ (చదువుతున్న తరగతిని ధ్రువీకరిస్తూ మా బడి/కాలేజి ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్ ఇచ్చిన Study Certificate కూడా జత చేస్తున్నాను).

☐ దీనితో జతచేసిన ______________________________________ అనే కథ పూర్తిగా నా స్వంతం.

☐ వేరెవరూ ఈ కథారచన ప్రక్రియలో నాకు సహాయపడలేదని ధ్రువీకరిస్తున్నాను.

☐ ఈ కథ వేరే ఏ రచనకూ అనువాదం, అనుసృజన, అనుసరణ, అనుకరణ కాదు.

☐ నేను ఈ కథను ChatGPT, Gemini, Claude, Grok వంటి AI కృత్రిమమేధతో సృష్టించలేదు.

☐ ఈ కథ ఇంతవరకూ ఎక్కడా, వాట్సాప్, ఫేస్బుక్, సోషల్ మీడియా, బ్లాగులు వంటి చోట్ల కూడా ప్రచురింపబడలేదు. నాటకంగా ప్రదర్శించబడలేదు.

☐ ఈ కథ ఇంతవరకూ ఏ పోటీకీ, పత్రికకూ సమర్పించలేదు.

☐ ఈ కథని తెల్సా నియమనిబంధనలకు పూర్తిగా కట్టుబడి పంపిస్తున్నాను.

☐ నా సంతకం____________________________________